సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 11, జనవరి 2024 పేజీలు - 8

# 'సూర్య' దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ






**నల్లగొండ జిల్లా బ్యూరో**

నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సూర్యా దిన పత్రిక నూతన సంవత్సరం (2024) క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన చేతుల మీదుగా ఆవిష్కరించారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా పని చేయాలని, సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత పత్రికలపై ఉందన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సూర్యా దిన పత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో దోసపాటి సత్య నారాయణ, ఉమ్మడి జిల్లా మేనేజర్ సుధీర్, నల్లగొండ జిల్లా బ్యూరో మాదురి యాదగిరి,రిపోర్టర్స్ సంపత్ రెడ్డి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

**నిష్పక్షపాత వార్తలకు ముందు వరుసలో సూర్యా దిన పత్రిక.... ఏడి పి.శ్రీనివాస్**

నిజాలను నిష్పక్షపాతంగా, నిర్భయంగా రాయడంలో సూర్యా దిన పత్రిక ముందు వరుసలో ఉంటుందని ఏడి పి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో సూర్యా దిన పత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ప్రింట్ మీడియా రంగంలో నూతన ఒరవడులు సృష్టించి తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సూర్యా దిన పత్రిక సంపాదించుకుందన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీస్తూ వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు సూర్యా దిన పత్రిక జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కోట్లలో పాఠకులను సంపాదించుకుని ప్రజల ఆదరణ పొందడం గొప్ప విజయమన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో దోసపాటి సత్యనారాయణ, మేనేజర్ కాటేపల్లి సుధీర్ కుమార్, నల్లగొండ జిల్లా బ్యూరో యాదగిరి, రిపోర్టర్స్ సంపత్ రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో నిర్ధిష్ట కార్యాచరణలో

# పకడ్బందీగా అమలు చేసి లక్ష్యాన్ని పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్లగొండ జిల్లా బ్యూరో**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి ఇతర కార్యక్రమాలను క్షేత్ర స్థాయలో నిర్ధిష్ట కార్యాచరణతో పకడ్బందీగా అమలు చేసి ఆయా కార్యక్రమాల లక్ష్యం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో ఏర్పాటు చేసి సమావేశంలో డి.ఆర్.డి.ఏ ద్వారా అమలు చేస్తున్న ఆయా కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొన్ని మండలాలలో అభివృద్ధి పనులు వెనుకబడి ఉన్నాయని, అందుకు గల కారణాలను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల హాజరు శాతం పెరిగేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు. నాంపల్లి మండలంలో సరాసరి కూలీలకు అతి తక్కువ వేతనం కు గల కారణాలు తెలుసుకొని పనులు గుర్తించి కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఏ.పి.డి.ని ఆదేశించారు. మిర్యాలగూడ మండలంలో సరాసరి లేబర్ టర్నౌట్ తక్కువగా ఉందని మెరుగు పరచాలని కోరారు. మొబైల్ ద్వారా హాజరు శాతం గురించి దాని ఫలితాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలం, గ్రామాల వారిగా చేయవలసిన పనులను గుర్తించి లేబర్ టర్నౌట్ పెంచాలని ఆదేశించారు. గ్రామాల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ సెక్రటరీలు, అవసరం అయితే మేట్స్ లలో చదువుతున్న మొబైల్ వాడకంలో పరిజ్ఞానం ఉన్న వారి చేత మొబైల్ యాప్‌లో హాజరు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన నర్సరీలు వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, సంపద వనాలు, సీఎం గిరి వికాసం, బడ్జెట్‌తో పాటు బ్యాంకు లింకేజీ వివరాలు,శిక్షణ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంత ప్రజలు బాగుపడేలా జీవనోపాదులు కల్పించాలని ఆమె తెలిపారు. గ్రామాల వారిగా, మండలాల వారిగా ప్రజలకు ఎందులో ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉన్నాయో క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆ విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. వ్యవసాయ ఇతర శాఖల భాగస్వామ్యం చేసుకొని ఆయా అధికారులతో సంప్రదింపులు చేయాలన్నారు. స్త్రీ నిధి ద్వారా రుణాల మంజూరులో ఆశించిన ప్రగతి లేదని లక్ష్యం మేర రుణాలు మంజూరు చేసి ప్రగతి మెరుగు పరచాలని ఆమె ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజి సమీక్షించి, ఎన్.పి.ఏ ఎక్కువగా వుందని, రెండు శాతం లోగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో లబ్దిదారులకు 9 రకాల పెన్షన్లు అందిస్తున్నామని అందులో ఆసరా, వృద్దాప్య, వికలాంగ, వితంతు, మొదలగు పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా ఆసరా పెన్షన్ లకోసం వచ్చిన దరఖాస్తులు డేటా క్రోడీకరించి సిద్దం చేయలని సూచించారు. యువతకు ఇంగ్లీషు,కంప్యూటర్ ట్రైనింగ్ శిక్షణ ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కువగా సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని తెలుపగా, కలెక్టర్ వెంటనే స్పందించి ఫిబ్రవరి మాసం మొదటి వారంలో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కలెక్లర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిఆర్‌డిఓ కాళిందిని, ఏపిడిలు, ఏపిఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# జీవో 59 అక్రమ రిజిస్ట్రేషన్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### నల్లగొండ జిల్లా హౌసింగ్ సొసైటీ



నల్లగొండ అర్బన్ న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలో 59 జీవోను అడ్డుపెట్టుకుని కొందరు జర్నలిస్టులు అక్రమంగా రిజిస్టేషన్లు చేసుకున్న దానిపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందనకు బుధవారం నల్లగొండ జిల్లా హౌసింగ్ సొసైటీ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కేంద్రంలోని పానగల్ నీటి పారుదల శాఖ క్వార్టర్స్‌ను (ప్రభుత్వ భూమిని) జీవో 59 ద్వారా అక్రమంగా రిజిస్టేషన్లు చేసుకున్నారని అప్పటి జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు అనేక పోరాటాలు చేయడం, రాష్ట్ర స్థాయిలో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశామని సొసైటీ సభ్యులు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అక్రమ భూ రిజిస్టేషన్ పై సమగ్రమైన విచారణ జరిపి సదరు రిజిస్టేషన్లు అక్రమమని జిల్లా యంత్రాంగం తేల్చినందున అట్టి అధికారిక రద్దు ఫైల్ సిద్దంగా ఉన్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదని పెండింగ్ లోన ఉన్న ఈ ఫైల్ పై నూతన జిలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని నల్లగొండ హౌసింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు గార్లపాటి కృష్ణారెడ్డి, జి. జయశంకర్‌లతో పాటు పలువురు జర్నలిస్టులు వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

## యాదగిరిగుట్ట మండలం మల్లా పురం గ్రామంలో

# అక్రమ నిర్మాణ భవనం అధికారుల పరిశీలన






యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య రైతువేదిక పేరుతో 20 గుంటల రెవెన్యూ నక్షబాటను కబ్జా చేసి అక్రమంగా ఇళ్లను నిర్మించారని మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ కలెక్టరు పిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన్నట్లు డీఎల్పీవో యాదగిరి తెలిపారు. గ్రామ పంచాయతీలో రికార్డులను తనిఖీ చేశామన్నారు. ఆరోపన

### అక్రమ నిర్మాణంపై వచ్చిన పిర్యాదు పై డీఎల్పీవో

యాదగిరి బుధవారం విచారణ చేపట్టారు. ఎదుర్కొంటున్న సర్పంచ్ కర్రె వెంకటయ్యతో పాటు పిర్యాదుదారుడు మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ లిఖితపూర్వకంగా వివరణ స్వీకరించిన్నట్లు వెల్లడించారు. రైతువేదిక పేరుతో నిధులు దుర్వినియోగంపై స్పష్టమైన ఆధారాలులేవని వ్యవసాయం, విద్యుత్, రెవెన్యూ విభాగాల నుంచి వివరాలు సేకరించి నివేదికను తయారు చేసి కలెక్టర్ కు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి ఊపేశ్, అదికారులు, పోలీసులు పాల్గొన్నారు. మంగ సత్యనారాయణ క్షమాపనలు చెప్పి, గ్రామంలో అడుగు పెట్టొద్దని మల్లాపురం సర్పంచ్ కర్రె వెంకటయ్య ప్రకటించారు. విచారణకు వచ్చిన అధికారులకు పూర్తిస్థాయి సహకరించిన్నట్లు తెలిపారు. బుధవారం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఆయన అనుచరులు తమపై కక్ష్య సాధింపు చర్యలు చేపట్టారని ఆవేదన చెందారు. తమ స్వంత భూమిలో స్వంత నిధులతో భవనాన్ని నిర్మించుకున్నట్లు వెల్లడించారు. ఇందులో ఎలాంటి అధికార దుర్వినియోగం, కబ్జాకు పాల్పడలేదన్నారు. రైతు వేదిక పేరిట నిధులు కేటాయించి, 20 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని వస్తున్న ఆరోపనలు సరైనవి కావన్నారు. స్వంత భవనంలో అసాంఘిక కార్యకలాపాలు, మద్యం వ్యాపారం చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. ప్రభుత్వ భూమి కబ్జా చేసిన్నట్లు రుజువైతే అధికారులు చేపట్టిన చర్యలు సిద్ధమేనని స్పష్టం చేశారు. తప్పుడు ఆరోపనలు చేస్తే ఊరుకునేది లేదని, త్వరలో మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణపై పరువునష్టం దావా వేస్తున్నట్లు ప్రకటించారు.

# ప్రముఖ మధురకవి గోదాసు బాలయ్య అనారోగ్యంతో మృతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని ప్రముఖ మధుర కవి గోదాసు బాలయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోదాసు బాలయ్య (పేపర్ బాలయ్య) మధుర కవి అనారోగ్యంతో మృతి చెందడంతో పలువురు నాయకులు బాలయ్య మృతదేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, జెల్లా వెంకటేశం, రామిని రమేష్, లెంకల ప్రవీణ్, గోలుసుల ప్రసాద్,కొమ్ము శేకర్,కొత్త పల్లి అబ్రహం కుమార్, లవణం సాయి మొహమ్మద్, అజార్, స్వామి మోటే క్రాంతి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకు శ్రీ గోదాదేవి కళ్యాణోత్సవం ఆహ్వానం అందజేత



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 14 తేదీన శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి వారి కళ్యాణం మహోత్సవాలకు విచ్చేయాలని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను స్థానిక సర్పంచ్ గోదాసు శిరీషపృధ్విరాజ్, ఆలయ కమిటీ ఛైర్మన్ లవణం ఉపేందర్ ఆహ్వానించారు. మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి స్వామివారి కళ్యాణం మహోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. శ్రీ చెన్నకేశ్వర దేవస్థానంలో డిసెంబర్ 17నుంచి జనవరి 14వరకు స్వామివారి మార్గలి ఉత్సవాలు జరుగుతున్నాయాని, లవనం ఉపేందర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఎండి రేహాన్,ఎండి అక్రం,గోలుసుల ప్రసాద్,మోటే రమేశ్ తదితరులుపాల్గొన్నారు.

# రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మేడి ప్రియ దర్శిని జన్మదిన సందర్భంగా దుప్పట్లు పంపిణి చేశారు. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఈ విపరీత వాతావరణానికి హైదరాబాద్ మహా నగరంలో నిరాశ్రయులు చాలా ఇబ్బందిపడుతున్నారని రహదారులపై రాత్రి పూట నిద్రించే ఈ అభాగ్యులను చలి తీవ్రత వేధిస్తోందని ఇలాంటి పేదలను ఆదుకునేందుకు రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని నియోజకవర్గ పరిధిలో ఆరు మండలాల్లో తిరుగుతూ దుప్పట్లు పంపిణి చేశారు. గత కొన్ని రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగిందని ఈ విపరీత వాతావరణానికి నియోజకవర్గ పరిధిలో వున్నా నిరాశ్రయులు చాలా ఇబ్బందిపడుతున్నారని రాత్రి పూట నగరమంతా తిరిగి రోడ్ల మీద, బస్టాండ్‌లో పడుకున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆసుపత్రిల వద్ద, దేవాలయాల దగ్గర రాత్రి పూట నిద్రిస్తున్న పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.



# మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిను కలిసిన శ్యాము సుందర్ రావు, మాజీ ఎమ్మెల్యే



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ః మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ వరంగల్ పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో భువనగిరి వివేరా హోట్ వద్ద యాదాద్రి జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ పి.వి. శ్యామ్ సందుర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాప్రట కార్యవర్గ సభ్యులు పొతంశెట్టి రవీందర్, పడాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర మహేందర్, గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాతి ముగ్గుల పోటీలు



భువనగిరి(రాజపేట) మేజర్‌న్యూస్ఃరాజపేట మండల కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు ఫౌండేషన్"పివి శ్యాంసుందర్‌రావు ఫౌండేషన్"సౌజన్యంతో మహిళా మోర్చా ఆద్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్బంగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గోన్ని సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గోన్నారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు 1,2,3 స్దానాలలో బహుమతులను అందజేసి,భారతప్రదాని నరేంద్రమోడి బోమ్మ కలిగిన గోడ గడియారాలను అందజేసారు.ఈ సందర్బంగా పివి శ్యాంసుందర్‌రావు మాటలాడుతు పోటీలలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి ఋభినందనలు తెల్పారు.మహిళా అభ్యున్నతికి నరేంద్రమోడి ప్రభుత్వం అనేక పధకాలను అమలు చేస్తుందని తెల్పారు.ప్రస్తుతం అమలు చేస్తున్న పధకాలను మహిళలకు వివరించారు.ఈ పధకాలను ప్రతి ఓక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జనాబాలో సగం ఉన్న మహిళలకు అవసరాలను నరేంద్రమోడి గుర్తించి అట్టి అవసరాలను వెంటనే అమలు చేస్తున్నారని తెల్పారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం,పడాల శ్రీనివాస్,వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్,పోతంశెట్టి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్,స్దానిక ఎంపిటిసి దాచేపల్లి రాజు,మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి,ప్రదాన కార్యదర్శి గవల సిద్దేశ్వర్,గాండ్ల నర్సింగరావు,మహిళా మోర్చాప్రదాన కార్యదర్శి కస్తూరి మాధురి,బూర్గు రాణి,నలిని,చిగుళ్ల బీరప్ప తదితరులు పాల్గోన్నారు.

**కోదాడ :** 14వ వార్డులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. 150 మంది మహిళలు పాల్గొని అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. మడతల వెంకటేశ్వరరెడ్డి దాతృత్వంతో ప్రథమ బహుమతి అందజేశారు. నకిరికంటి దయాకర్, కందిబండ శ్రీనివాసరావు దాతృత్వంతో ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పలువురు దాతల సహకారంతో కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. పులిగండ్ల నాగేశ్వరరావు, నరేందర్, రామకృష్ణ, కోటేశ్వరరావు, గెల్లి లక్ష్మీనారాయణ, దయాకర్, శ్రీనివాసరావు, నవీన్, నరేష్, రాము, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# జాన్‌పహాడ్ షాహిద్ దర్గా కాంట్రాక్టర్ల దోపిడిని ప్రభుత్వం అరికట్టాలి

## పైసల్ ఫుల్ వసతులు నిల్...

## హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఎస్పీ ఇన్చార్జి రాపోలు నవీన్ కుమార్



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః జాన్ పహాడ్ సూదులు బాబా దర్గా కాంట్రాక్టర్ల దోపిడిని ప్రభుత్వం అరికట్టాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇచ్చార్జి రాపోలు నవీన్ కుమార్ అన్నారు. బుధంవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలోని ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డికి బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతీకైన సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని అత్యంత పవిత్రమైన జాన్ పహాడ్ షహీద్ దర్గా విశిష్టత తెలియని వారుండరని రెండు తెలుగు రాష్ట్రాల నుండి నిత్యం భక్తులు సైదులు బాబా దర్శనానికి వచ్చి తమ మొక్కులు చెల్లించు కుంటారని, దర్గా వద్ద కందూరుకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులను నిలువు దోపిడి చేస్తున్న దర్గా కాంట్రాక్టర్లు తమకు ఇష్టం వచ్చిన రీతిలో నగదు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా భక్తుల వసతులు గాలికొదిలేసి అందినకాడికి దోచుకుంటున్నారని ప్రతి ఏటా జనవరిలో ఉర్సు ఉత్సవాలకు లక్షల్లో భక్తులు కోట్లలో ఆదాయం వస్తునప్పటికి కనీసం వసతుల కల్పనలో వక్ఫ్ బోర్డ్ అధికారులు విఫలమయ్యారని, దర్గా పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రమైన వాతావరణంలో భక్తులు అవస్థలు పడుతున్నా అధికారలు నిమ్మకు నీరు తిన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, సైదన్న సన్నిధిలో మధ్యతరగతి కుటుంబాలు హడాలెత్తిపోతున్నారన్నారు. అంతే కాకుండా దర్గా పరిసర ప్రాంతాలలో విపరీతమైన మద్యం అందుబాటులో ఉంటుందని ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బహుజనులందరు ఆరాధించే దర్గా పవిత్రతను కాపాడాలని ఉర్సు ఉత్సవాలు ప్రారంభం నాటికి అన్ని సౌకర్యాలు కల్పించాలి అన్నారు. కార్యక్రమంలో కొండమిది నర్సింహారావు, వట్టెపంపగు సతీష్, సాయి, కత్తి నరసింహ, పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్ళేవారు జాగ్రత్తగా ఉండాలి : ఎస్సై పరమేష్

నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః నేరేడుచర్ల మండలంలో సంక్రాంతికి ఊరికి వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని బుధవారం నేరేడుచర్ల ఎస్ఐ పి. పరమేష్ కోరారు. పండుగొచ్చిందంటే పట్టణ్లాని ప్రజలంతా సొంతూళ్లకు వెళ్తుంటిరు. దీంతో తాళం వేసిన ఇళ్లే టార్గెట్ గా దొంగలు చోరీ లకు పాల్పడుతుంటాన్నారు. విలువైన వస్తువులు, డ బ్బులను ఇంట్లో ఉంచకుండా లాకర్లలో భద్రపరచాలని కోరారు. ఊరెళ్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దారు. ఊరెళ్లే ముందు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వటం మంచిదన్నారు.

# నేర స్థలాన్ని పరిశీలించిన ట్రైనీ ఐపీఎస్ రాజేష్

నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః ఈ నెల 2న రాత్రి పెంచికల్ దిన్నె గ్రామపంచాయితీ పరిధిలోని తెలగరామయ్యగూడెంలో హత్యకు గురైన సోమగాని లీలమ్మకు సంబంధించిన నేరస్థలాన్ని బుధవారం ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనన్ పరిశీలించారు. కేసుకు సంబంధించిన పలు విషయాలు తెలుసుకొని, సీఐ రామలింగారెడ్డి, ఎస్సై పరమేష్ లకు పలు సూచనలు చేశారు.



### లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించేందుకు

# బిజెపి మత రాజకీయాలకు రాముని పేరుతో తెరలేపుతుంది

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : అయోధ్యలో రాముని పేరుతో దేశవ్యాప్తంగా మతం చుట్టూ తిరిగే రాజకీయాలకు బిజెపి తెరలేపిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, అన్నారు.బుధవారం చౌటుప్పల్ పురపాలక పరిధి జయశ్రీ ఫంక్షనల్ హాల్‌లో, యాదాద్రి జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రెండవ రోజు రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, పార్టీ నిర్మాణం, పని పద్ధతులపై పార్టీ శ్రేణులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే లోక్‌సభ ఎన్నికలకు విజయం సాధించెందుకు బిజెపి మత రాజకీయాలకు పునుకుందని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బలహీన వర్గాలైన మైనార్టీలపై, దళితులపై,మహిళలపై దాడులు దాడులు చేస్తుందని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం రిజర్వేషన్లపై కుట్ర, పాఠ్యాంశాలలో స్వతంత్ర సమరయోధుల చరిత్ర పుటలను చెరిపి వేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ఈ సమయంలో అభ్యుదవాదులుగా కమ్యూనిస్టులుగా సమాజ మార్పు కోసం పనిచేసే హితులుగా గ్రామ గ్రామాన బిజెపి కుట్రలను బయటపెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఓట్లు సీట్ల కోసం మాత్రమే కమ్యూనిస్టులు పనిచేయరని ఓట్లు లేకున్నా సీట్లు లేకున్నా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజల గొంతుగా నిలుస్తారని అన్నారు. ఎన్నో నిర్బంధాల చరిత్ర సిపిఎం పార్టీదని గుర్తు చేశారు. పటిష్టమైన కార్యకర్తను నాయకుని తయారు చేసుకునేందుకే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, మేక అశోక్ రెడ్డి, మంగ నరసింహులు, జిల్లా సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపాలిటీ కార్యదర్శి బండారు నరసింహ, సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్, చౌటుప్పల్ మున్సిపల్ సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, నాయకులు తడక మోహన్, రాగీరి కిష్టయ్య, బొజ్జ బాలయ్య, చీర్క సంజీవరెడ్డి, గోశిక స్వామి ఉష్కాగుల రమేష్ గౌడ్, బత్తుల దాసు ఎండి ఖయ్యూం, గుణమోని రాములు, కలకుంట్ల శివ, ఎస్.కె మదార్, ఎర్ర ఊషయ్య, బొడ్డు అంజిరెడ్డి, పల్లె మధు కృష్ణ,వెంకటేశం అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు శుభాకాంక్షలు

### చోల్లేటి ప్రభాకర్

నల్లగొండ అర్బన్ న్యూస్ః జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దాసరి హరి చందన విశ్రాంత ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య ప్రస్థానం పుస్తకాన్ని, 365 డేస్ ఆఫ్ రిజటైర్డ్ లైఫ్ పుస్తకాన్ని కలెక్టర్‌కు ఆయన అందజేశారు. జిల్లా అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.



# నేడు మండల సర్వసభ్య సమావేశం

### అధికారులు తమ నివేదికలతో సకాలంలో హాజరు కావాలి

### ఎంపిడిఓ అర్.భాస్కర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మూడు నెలలకో సారి జరిగే మండల సర్వసభ్య సమావేశం గురు వారం ఉదయం 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరుగుతుంది అని ఎంపిడిఓ అర్.భాస్కర్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి అధికా రులు తమ నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు. ప్రజా ప్రతినిధులు సమావేశానికి సకాలంలో హాజరై విజయ వంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### – తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఎన్నికల మేనిఫెస్టో హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ము అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్య క్షులు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగం నీటిపారుదల రంగానికి సంబంధించిన అంశాలు ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రధానంగా ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, మూడు లక్షల రుణము కౌలు రైతులతో సహా ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసాగా ఇస్తామని అన్నారని, భూమి లేని వారికి 12వేల రూపాయలు సంవత్సరానికి రాయితీగా ప్రకటించారని, పంటల భీమా పథకంతో పాటు నకిలీ విత్తనాలు క్రిమిసంహారక మందుల వ్యాపారం చేసే వారిపై పీడీ యాక్ట్ తో పాటు ఆస్తులు జప్తు చేస్తామని ప్రకటించారని, వాటన్నిటినీ వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరలకు తోడుగా బోనసులు చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అసైన్డ్ భూముల పునరుద్ధరణ భూసేకరణలో పట్టా భూము లతో పాటు అసైన్డ్ భూములకు కూడా సమాన ధర చెల్లిస్తామని మేనిఫెస్టోలో వాగ్దానం చేశారని వాటిని కూడా వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహ, జిల్లా కార్యదర్శి బాలరాజు గౌడ్, నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు, నూకల భాస్కర్ రెడ్డి, బబ్బురి పోశెట్టి, తొడ యాదిరెడ్డి, చిరిక సంజీవరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, పొట్ట శీను తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి పబ్లిక్ ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి



గుండాల, మేజర్‌న్యూస్ ః మన తెలంగాణ గుండాల పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో జిల్లాలను అగ్రస్థానంలో నిలపా లని యాదాద్రి డి.ఈ.ఓ కె. నారా యణ అన్నారు. ఆకస్మిక పర్యట నలో భాగంగా గుండాల మండ లంలోని కస్తూర్బా గాంధీ బాలి కల విద్యాలయాన్ని సందర్శిం చారు. పాఠశాల వసతులను, బోధానాతీరును, అభ్యసనా స్థాయిలను పరిశీలిం చారు. పదవ తరగతి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం సిఆర్‌టిలతో సమావేశమై ఎస్ఎస్‌సి ప్రత్యేక తరగతు లపై శ్రద్ధ పెంచి చక్కటి ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నీలం శ్రీనివాసు, కేజీబీవీ ఎస్.ఓ ఆర్. విజయలక్ష్మి, గుండాల సి ఆర్ పి లింగయ్య, మోత్కూర్ సి ఆర్ పి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన శ్రీ రామాంజనేయ లారీ డ్రైవర్ అసోసియేషన్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామం శ్రీ రామాంజనేయ లారీ డ్రైవర్ అసోసియేషన్ యూనియన్ సభ్యుడైన రుద్రారపు వెంకన్న మొర్సు గూడెం వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న కమాన్ (ఆర్చి) మంచుకు కనిపించక పోవడంతో బైక్ పై వెళ్తున్న వెంకన్న ప్రమాదవశాత్తు క్రిందపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో మా యూనియన్ అసోసియేషన్ తరపున అతనిని పరామ ర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షుడు లోడే సత్యనారాయణ ఉపాధ్యక్షుడు పాలకూరి రాకేష్ మెట్టు నాగ శంకర్ నందిపాటి మహేష్ వీరమల్ల బాలరాజు లోడే రవితేజ పాలకూరి రాము ఆవుల వేణు మెట్టు నరేష్ పాల్గొన్నారు.

# అభయహస్తం గ్యారంటీల డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలి

### కలెక్టర్

చిట్యాల, మేజర్‌న్యూస్ : అభయాహస్తం ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. బుధవారం చిట్యాల, నార్కట్‌పల్లి తహసిల్దార్ కార్యాలయంలలో కలెక్టర్ ప్రజా పాలన అన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ కేశవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డేటా ఎంట్రీ చేయాలని అధికారులకు సూచించారు అభయహస్తం గ్యారంటీల కోసం వచ్చిన దరఖాస్తులలో తప్పనిసరిగా ఆధార్ నెంబర్ ను ఆన్లైన్లో డేటా ఎంట్రీ నమో దు చేయాలన్నారు. దరఖాస్తులను డేటా ఎంట్రీ చేస్తున్నప్పుడు ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లు కొన్ని దరఖాస్తులలో మొబైల్ నెంబర్లు నమోదు చేయలేదని తెలుపగా,అదికారులు వెంటనే స్పందించి సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీల ద్వారా వారి ఫోన్ నెంబర్లను సేకరించి నమోదు చేస్తున్నట్లు వివరించారు. గ్యారంటీల వారీగా దరఖాస్తులను వేరు వేరు చేసి కంప్యూటరీకరణ చేస్తున్న విధానాన్ని ఆమెకు అధికారులు వివరిం చారు. టీం లీడర్లు విధిగా అభయ హస్తం దరఖాస్తులను దగ్గర ఉండి పర్యవేక్షించి ఎక్కడా తప్పులు దొర్లకుండా పూర్తి చేయాలని అని అన్నారు.ఆన్లైన్ డాటా ఎంట్రీ పూర్తయిన దరఖాస్తులను ట్రంక్ బాక్సులలో లేదా బీరువాలలో భద్రపరచాలని తహశిల్దార్‌లను ఆదేశించారు. చిట్యాల మండలంలో 13814, చిట్యాల మున్సి పాలిటీలో 4671, నార్కట్‌పల్లి మండలంలో 16899 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల ప్రత్యేక అధికారి, మత్స్య శాఖ ఏ.డి.వెంకయ్య, చిట్యాల తహసిల్దార్ దశరథ నాయక్, మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, నార్కట్‌పల్లి తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి




చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన కనకటి ప్రశాంతి సురేష్ యాదవ్ కుమారుడు బాలగంగాధర్ తిలక్ యాదవ్ మొదటి పుట్టిన రోజు వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వాదించారు. ఆయన వెంట నసర్లపల్లి గ్రామ మాజీ యం.పి.టి.సి. జెల్లా యాదగిరి, గొల్లపల్లి గ్రామ ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, పంచాయతీ కార్యదర్శి బాలు యాదవ్, గుణమోని కొండల్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేము ప్రజా సేవకులం

## కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

## ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మేము ప్రజలకు సేవకులమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మాల్ వెంకటేశ్వరనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్, రషీద్ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొందూరు. భవాని పవన్ కుమార్, ఊరే లక్ష్మణ్, అంగిరేకుల గోవర్ధన్, పాషా, అజార్, ఇమ్రాన్, శ్రీను తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితున్ని పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కూనురి సాయికుమార్ గౌడ్ మామయ్య సుర్వీ ఇస్తారి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడ్డారు. ఎల్బీనగర్ పవన్ సాయి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం ఆసుపత్రికి విచ్చేసి ఇస్తారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను హాస్పిటల్ ఎండి ఆల్లేటి శ్రీనివాస్ గౌడ్ నూ అడిగి తెలుసుకొని మెరుగ్తైన వైద్యం అందించాలని వైద్యులను, ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, పూస బాలకిషన్, మారగోని ఆంజనేయులు, కూనురు వెంకట రమణ, వెంకటేశ్వం,కడారి అభి, రాపోలు నాగరాజు, మేడి హరి పాల్గొన్నారు.



# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్ గొంతు ఆపరేషన్ చేసుకొని బయటికి వచ్చింది సందర్భంగా కలిసి వారి ఆరోగ్య ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా వారికి చేనేత మగ్గం పైన తీసిన చిత్ర పటాన్ని వారికి అందజేశారు. మండలంలో ఉన్న పెండింగ్ రోడ్లనుపూర్తి చేస్తానని హామీ ఇచ్చారని, వనం హర్షని చంద్రశేఖర్ తెలిపారు.

# మాట తప్పని, మడిమతిప్పని నాయకులు కోమటిరెడ్డి బ్రదర్స్

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మాట తప్పని మడిమతిప్పని నాయకులు కోమటిరెడ్డి బ్రదర్స్ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలోకోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. గతంలో ఒక మారు పాఠశాలకు వచ్చి పాఠశాలలో ఉన్న దీన పరిస్థితిని మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు దృష్టికి తీసుకువెళ్లగా పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఉంటాయని అన్న మాట ప్రకారంగా నేడు చలికాలంలో ఇబ్బంది పడుతున్న విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీతో పాటు, క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో పాఠశాల చుట్టూ ఫెన్సింగ్ పాఠశాలకు 6సిసి కెమెరాలు, పాఠశాల గదులకు డోర్లు, మొదలగు సమస్యలతోపాటు ఎలాంటి సమస్యలు ఉన్న వచ్చే ఫెస్టివల్ తర్వాత తుంగతుర్తిలో నిర్వహించబోయే నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొననున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అమలయ్యే విధంగా చేస్తామని హామీ ఇచ్చినారు. అత్యధిక మార్కుల విషయంలో రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థులకు లక్ష రూపాయలు, జిల్లాస్థాలు వారికి 50 వేల రూపాయలు, మండల స్థాయిలో రాణించిన వారికి 10000 రూపాయలు బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కటకం వెంకటేశ్వర్లు, కొత్తగూడెం సర్పంచ్ విజయ్ జటంగి మహేష్, నరేష్, రాములు, లింగరాజు సందీప్, అశోక్, రంజిత్, ఎస్ఓ మౌనిక, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ మండలం ముదిగొండ ఉమ్మడి గ్రామ పంచాయితీలో ఉన్న వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉమ్మడి గ్రామపంచాయితీలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో తను పుట్టినటువంటి గడ్డ ఉమ్మడి ముదిగొండ గ్రామపంచాయితీ గడ్డ ఇక్కడ ఉన్నటువంటి ప్రజలందరూ స్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు. జరిగిన ఎన్నికల్లో నాకు అండదండ లుగా నిలబడి నన్ను అత్యధిక మెజార్టీతో తెలిపించి శాసనసభకు పంపిన ప్రజలకు అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గంలోని ప్రజలందరికీ వీరభద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు. నేను ప్రజలందరికి ఎప్పుడూ అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించడానికి నిరంతరము కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఎల్లంపల్లి



నరసింహ ఎంపీపీ జానీ యాదవ్ పిసిసి సభ్యులు జల నర్సింహారెడ్డి దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చిరందాస్ కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎంపిటిసి జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సకాలంలో పథకాలు అమలయ్యేలా అధికారులు కృషి చేయాలి

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : లబ్దిదారులకు సకాలంలో పథకాలు అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని, ఆలేరు నియోజక వర్గ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి సాగునీటి పథకాలపై ఆయన జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే లతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టు బస్వాపూర్ రిజర్వాయర్, ప్యాకేజీ 14, 15, ప్యాకేజీ 16 కాలువలు, బునియాధి గాని కాలువ పనుల పురోగతి, వాటికి సంబంధించిన భూసేకరణ వివరాలను నీటి పారుదల శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ, వై.టి.డి.ఏ. అధికారులతో సమీక్షించారు. రిజర్వాయర్, కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణ పనుల పట్ల తగు సూచనలు చేసారు. ప్రతి అధికారి కూడా ప్రజలకోసం పనిచేయాలని, ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు ప్రకాలంలో చేరేలా, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా వారిని అవగాహన పరచాలని, అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడాలని, ఆలేరు నియోజక వర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఆలేరు నియోజక వర్గానికి పది విద్యుత్ సబ్‌స్టేషన్స్ మంజూరు అయ్యాయని, వాటికి స్థల సేకరణ చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ ప్రాధాన్యతాక్రమంలో నీటిపారుదల, చెరువులు, చెక్ డ్యాములు, రోడ్లు పనులకు సంబంధించి ప్రణాళికలు సమర్పించాలని, విద్యుత్ సబ్ స్టేషన్లకు కావలసిన స్థల సేకరణ రేపటి లోగా పూర్తిచేయాలని తహశీలుదార్లను ఆదేశించారు. బునియాధిగాని కాలువ పెండింగ్ పనుల అంచనా ప్రతిపాదనలను, నృసింహ సాగర్ ముంపు గ్రామాలైన లాప్పా నాయక్ తండా, చౌక్ల తండాలకు సంబందించిన భూసేకరణకు, ఆర్ %డ% ఆర్ కు సంబందించిన నిధులు అవసరమని అధికారులు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకువచ్చారు. సమీక్షా సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, నీటిపారుదల శాఖ ఎస్.ఇ. శ్రీనివాస్, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఇ. శంకరయ్య, పంచాయితీరాజ్ ఇఇ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగలక్ష్మి, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, తహశీలుదార్లు తదితరులు పాల్గొన్నారు.

# పత్తికి కనీస మద్దతు ధర ఇవ్వాలి

నడిగూడెం మేజర్ న్యూస్ : పత్తికి కనీస మద్దతు ధర ఇవ్వాలని నడిగూడెం మండల రైతు సంఘం నాయకులు , సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశారు, బుధవారం మండలంలోని కేశవాపురం , గోపాలపురం , కరివిరాల గ్రామాలలో పర్యటించి పత్తి రైతులు ఎదుర్కోంటున్న సమస్యలపై పత్తి రైతులతో మాట్లాడుతు ఒక ఎకరం పత్తి చేను వ్యవసాయానికి ఖర్చు 35 వేల నుండి 40, 000 వరకు అవుతుంది పత్తి కోత దశకు రావాలంటే కోతుల బెడద నుండి కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కోత దశలో కూలీల సమస్య తీవ్రంగా ఉందని వారన్నారు అన్ని సమస్యలను అధిగమించి మార్కెట్‌లో విక్రయిచాలంటే దళారుల చేతిలో మెసపోవలసి వస్తుందన్నారు, ఒక కింటాకు కనీసం మద్దతు ధర 10,500 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు....

# అయోధ్య శ్రీ రామయ్య అక్షింతలు పంపిణీ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని కుమ్రవాడ, వడ్డెరి వాడ, బంటు వాడల్లో ఇంటింటికి అయోధ్య శ్రీ రామయ్య అక్షింతలు, సింగిల్ విండో డైరెక్టర్, మాజీ ఎంపిటిసి కన్నెకంటి వెంకటేశ్వరాచారి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గొరిగే నర్సింహ్మా, గొలుసుల ప్రసాద్, సింద్దం లింగయ్య, కడగంచి జంగయ్య,గోర్గె బిర్వ, మోటే రమేశ్, చంద్రగిరి వెంకటేష్, ఈతపుల రాజు, భూపతి నరసింహ, బండ లింగస్వామి, మిర్యాల మల్లేశం, మోటే నరేష్, మల్లేష్, గొరిగే శంకరయ్య, మొగులయ్య, మోటే నరసింహ, గొరిగే ప్రసాద్, బెడుద శేఖర్, లింగస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

**నీర్మెంలలో...** మండలంలోని నీర్మెంల గ్రామంలో అయోధ్య రాముల వారి అక్షింతలు బేతుజు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానగోండ మల్లికార్జున్, వార్డు సభ్యులు చల్లమళ్ళ గోవర్ధన్, రుద్ర గణేష్, బేతోజు ఉదయ్, సుర్వీ మల్లేష్, నోముల సుదర్శన్, చిప్పలపల్లి ఉపేందర్, ఏభూషీ రవి తదితరులు పాల్గొన్నారు.



**చివ్వెంల :** అయోధ్య శ్రీరామ జన్మభూమి నుండి అక్షింతలు మన గ్రామానికి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని గ్రామస్తులు అన్నారు. అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు, శ్రీరామ చిత్రపటాలు, కరపత్రాలు, శ్రీ ఆంజనే స్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ ఆధ్వర్యంలో జై శ్రీరామ్ నామ స్మరణంతో గ్రామంలోని ఇంటింటికి అక్షింతలు, శ్రీ రామ చిత్రపటాలు, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మండళహారతులతో రామ భక్తు కీర్తనలతో కాలనీలోని పలు ప్రాంతాల మీదుగా అక్షింతలతో శోశాయాత్ర ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ కార్యక్రమంల కన్నులపండుగగా జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న కటకం లోకేష్ మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం నిర్మాణం అనేది హిందువలు చిరకాల స్వప్నమన్నారు. నేడు ఆ కళ నెరవేరే సమయం ఆసన్నమైందన్నారు. ఈ మందిర నిర్మాణం కోసం 500 ఏళ్ళుగా ఎన్నో పోరాటాలు, త్యాగాలు జరిగాయని, అయోధ్యలో ఈ నెల 22 న భవ్య రాముడు కొలువు తీరుతున్న ఆరోజును ప్రతి హిందువు పండుగలా నిర్వహించుకోవాలన్నారు. అలాగే జనవరి 22 అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట రోజున ఇంటిముందు కనీసం 5 దీపాలు వెలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, జైల్ సింగ్, మిర్యాల గోవిందరెడ్డి, రాములు, యల్క నర్సిరెడ్డి, శిగ సురేష్, సుశీల, విజయ, విమల, కాంతమ్మ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపనలు చేశారు. పట్టణంలోని 12వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనుల కు, 7వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పెంటర్ దుకాణానికి తాళం వేశారు, తీశారు

## - ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా
## - పండుగ వరకు అవకాశం ఇవ్వమన్న కార్పెంటర్
## - సౌండ్ పొల్యూషన్ సర్టిఫికెట్ ఉంటేనే అనుమతి
## - గృహాల మధ్యనే కార్పెంటర్ దుకాణం





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డులో చుట్టూ గృహాలు, దుకాణాలు మధ్యలో కార్పెంటర్ దుకాణం ఎలాంటి అనుమతి లేకుండా నిర్వాణ కొనసాగుతుండడంతో కాలనీవాసులు కొందరు గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేయడంతో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వీరబాబు కార్పెంటర్ దుకాణానికి నోటీసులు ఇచ్చినా సదర్ వ్యక్తి స్పందించకపోవడంతో పోలీసుల సహకారంతో మంగళవారం కార్పెంటర్ దుకాణానికి తాళాలు వేసి సీజ్ చేశారు. కొండమల్లేపల్లిలోని కార్పెంటర్ దుకాణాల యజమానులు వారి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముందు వేసిన తాళాలు తీయాలని ధర్నా చేశారు. ఎంపీడీవోకు వినతి చేయగా ఎంపీడీవో బాలరాజు రెడ్డి వారితో మాట్లాడుతూ కార్పెంటర్ దుకాణం నిర్వాణ కొనసాగాలంటే పొల్యూషన్ సర్టిఫికెట్ తీసుకొని గ్రామపంచాయతీ అనుమతి తీసుకోవాలని తెలపడంతో కార్పెంటర్ దుకాణం నిర్వాహకుడు ప్రస్తుతం సంక్రాంతి పండుగ వరకు సమయం ఇవ్వాలని అనంతరం సర్టిఫికెట్ తీసుకొని అనుమతి తీసుకున్న కానీ దుకాణాన్ని కొనసాగిస్తామని తాత్కాలిక అనుమతి ఇవ్వాలని కోరడంతో ఎంపీడీవో స్పందించారు. పండుగ వరకు అనుమతి ఇవ్వాలంటే లిఖిత పూర్వకంగా పండుగ అనంతరం అనుమతి తీసుకున్నా కానే అక్కడ పని నిర్వహణ కొనసాగిస్తామని రాశి ఇవాలని తెలపడంతో ఆ విధంగానే లిఖితపూర్వకంగా రాయించుకున్న పిదప వేసిన తాళాలు తీసుకునే అనుమతి ఇచ్చామని ఎంపీడీవో బాలరాజు రెడ్డి తెలిపారు. కాలనీ వాసులు మాత్రం మాకు కాలనీలో సౌండ్ పొల్యూషన్ ఎక్కువగా ఉందని, మధ్యాహ్నం, రాత్రి సమయాలలో ఇంట్లో ఉండలేక పోతున్నామని తెలుపుతున్నారు. చెక్క రోలింగ్ పట్టిన సమయంలో చెవులో గువ్వ గుయ్యిమంటుంది అని, ఇండ్ల మధ్యలో అధికారులు అనుమతి ఇవ్వకపోయినా నిర్వాహకుడు కఠినంగా నిర్వహణ కొనసాగిస్తున్నారని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పండుగ అనంతరం కార్పెంటర్ దుకాణం అలానే కొనసాగుతే కాలనీ వాసులం కూడా ఎంపీడీవో కార్యాలయం, జిల్లా కేంద్ర కార్యాలయంలోనే ధర్నా చేయడానికి ఏమి వెనకాడబోమని అధికారులు సరైన నిర్ణయం తీసుకోవాలని కోరినారు.

# పత్తికి కనీస మద్దతు ధర ఇవ్వాలి : సిపిఎం



నడిగూడెం మేజర్ న్యూస్ : పత్తికి కనీస మద్దతు ధర ఇవ్వాలని నడిగూడెం మండల రైతు సంఘం నాయకులు , సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశారు, బుధవారం మండలంలోని కేశవాపురం , గోపాలపురం , కరివిరాల గ్రామాలలో పర్యటించి ప త్తి రైతులు ఎదుర్కోంటున్న సమస్యలపై పత్తి రైతులతో మాట్లాడుతు ఒక ఎకరం పత్తి చేను వ్యవసాయానికి ఖర్చు 35 వేల నుండి 40, 000 వరకు అవుతుంది పత్తి కోత దశకు రావాలంటే కోతుల బెడద నుండి కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కోత దశలో కూలీల సమస్య తీవ్రంగా ఉందని వారన్నారు అన్ని సమస్యలను అధిగమించి మార్కెట్‌లో విక్రయిచాలంటే దళారుల చేతిలో మెసపోవలసి వస్తుందన్నారు, ఒక కింటాకు కనీసం మద్దతు ధర 10,500 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సంఘాల సమ్మెకు మద్దతు

## సిపిఎం



చిట్యాల, మేజర్‌న్యూస్ : మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ దేశ వ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలకు సిపిఎం పార్టీ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో బుధవారం నాడు జరిగిన సిపిఎం మండల కమిటీల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మతోన్మాధ విధానాలతో, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈ నెల 26వ తేదీన జిల్లా, మండల కేంద్రాలలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూల ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. చిట్యాల, వెలిమినేడు గ్రామాలలోని కాలుష్యం వెదజల్లే యంపియల్ కంపెనీకి అదనపు అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల కమిటీ సభ్యులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా, కత్తుల లింగస్వామి, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, అక్కెనపల్లి నాగయ్య, కల్లూరి కుమార స్వామి, మేడి సుగుణమ్మ, గుడిసె లక్ష్మినారాయణ, నకిరేకంటి రాములు, మాదగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో బుధవారము గురుస్వామి తండ వెంకటేష్ ఆధ్వర్యంలో 16 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకున్నారు. ఈ సందర్భంగా గణపతి హెూమం స్వామి వారికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించి భజనలు చేసి ఇరుముళ్ళు కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. శబరిమల యాత్రకు బయలుదేరుతున్న వారిలో గురుస్వాములు రేపాక జగన్, దొంత సుదర్శన్, తండ నాగేష్, తండ రమేష్, శెట్టి శ్రీనివాస్, కుసుమ నరసింహ, గంట స్వాములు చేరాల లింగస్వామి, శెట్టి శివ, శెట్టి మనీష్, కత్తి స్వాములు కన్నే స్వాములు ఉన్నారు.

# ఆలయంలో నీరాట్టోత్సవ పర్వాలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం బుధవారం నుండి గోదా అమ్మవారి నీరాట్టోత్సవములు సందర్భంగా మొదటిరోజుస్వామివారుఅమ్మవారి జోడు సేవగా అమ్మవారిని దివ్య మనోహరంగా అలంకరించి తిరువీధి సేవ నిర్వహించడమైనది. గోదాదేవికి మహిళలు మంగళహారతులతో నీరాజనం పలికారు. స్వామి అమ్మవార్లు మంగళ స్నానం ఆచరిస్తారని భోగి పండుగ సందర్భంగా గోదాదేవి కళ్యాణం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈనీరాట్టోత్సవములు నిర్వహిస్తామని ప్రధాన అర్చకులు తెలియజేశారు. మొదటి రోజు భాగంగా పారాయనీకులు విశేష కుడారై పాశు రములను పఠించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రఘు, సూపరింటెండెంట్ సురేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.ం

# ఘనంగా "బేటి బచావో బేటి పడావో"కార్యక్రమము



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః "బేటి బచావో బేటి పడావో"కార్యక్రమమును జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా బేటి జన్మదినోత్సవం సందర్భంగా మాటలాడుతు జిల్లా మహిళా సాధికారత బృందం ఆడపిల్లలకు జన్మంనిచ్చిన తల్లిని ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్బంగా బాలింతలకు పుట్టిన ఆడబిడ్డలకు చీరలు,ప్రాకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమమును జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా సంక్షేమ అధికారి జి. అన్నపూర్ణ ప్రారంబించినారు. ఈ కార్యక్రమము జిల్లా ప్రాజుక్ట్‌ల వారిగా కొనసాగుతుందని తెల్పారు. ఈ కార్యక్రమములో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ కవిత,భువనగిరి సిడిపివో స్వరాజ్యం,సూపర్‌వైజర్లు పద్మ,నర్మదా,తదితరులు పాల్గోన్నారు.

# దప్పు చెప్పు వృతిదారులకు పెన్షన్ ఇవ్వాలి

## – చిలుకమారి గణేష్ మాదిగా

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃడప్పు,చెప్పు వృత్తిదారులకు పెన్షన్ మరియు పారిశుద్ధ్య కార్మికలను పర్మనెంట్ చేయాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర కోర్ కమీటి సభ్యులు చిలుకమారి గణేష్ అన్నారు. బుదవారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో జిల్లా కమీటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనకు ముఖ్య అతిథులుగా చిలుకమారి గణేష్ పాల్గోని మాటలాడుతు దేశంలో అనేక కులాలు ఉన్నాయని,ప్రతి కులానికి ఒక వృత్తి ఉన్నదని వాటిని ప్రభుత్వ గౌరవిస్తున్నాయని,కాని మాదిగ కుల వృత్తిని మాత్రం గౌరవించడంలేదని తెల్పారు. దేశంలోని అన్ని శుభకార్యంలకు డప్పులను పిలిచి గౌరవిస్తారని,కాని చెప్పులు కుట్టేవారికి పెన్షన్ సౌకర్యంలేదని వాపోయారు. గ్రామాలలో మాదిగ జాతి



మాత్రమే పారిశుద్య పనులు చేస్తారని,వారిని పర్మినేట్ చేయాలని కోరారు. అనంతరం గొడ పత్రికను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమములో చింతల శంకర్ మాదిగ,బింగి రాధమ్మ,ఇటుకల బంగారి,భూపతి కుమార్, నర్సింహ, సీత, రాములు తదితరులు పాల్గోన్నారు.

# గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని గృహాలక్ష్మీ లబ్దిదారులను కొనసాగించాలి

## – కంచర్ల రామకృష్ణారెడ్డి



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃగత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలను గుర్తించి అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం అందించిన గృహలక్ష్మి లబ్దిదారులను ఇటివల తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం యాధవిధిగా గృహలక్ష్మి లబ్దిదారులను కొనసాగించాలని కొరుతు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రంను జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆద్వర్యంలో ఇవ్వడం జరిగినదని భువనగిరి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్‌రెడ్డి,ప్రదాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ తెల్పారు. ఈ సందర్బంగా కంచర్ల రామకృష్ణారెడ్డి మాటలాడుతు అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పేదలకు అమలు చేస్తున్న పధకాలను కొనసాగించకుండ,పేదలను తీవ్ర ఇబ్బందులకు గురుచేస్తున్నారని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి,జిల్లా మాజీ గ్రంధాలయ ఛైర్మన్ జడల అమరేందర్ గౌడ్,మున్సిపాల్ ఛైర్మన్ అంజనేయులు,వైస్ ఛైర్మన్ చింతల కిష్టయ్య,తదితరులు పాల్గోన్నారు.

# ఆనాథలకు అండగా ఉండడం మన సామాజిక భాధ్యత

## – కొడారి వెంకటేశ్

భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ఃఆనాథలకు అండగా ఉండడం మన అందరి భాధ్యత అని సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేశ్,ధరణికోట నర్సింహ అన్నారు. ఈ సందర్బంగా యాదగిరిగుట్ట మండల పరిదిలోని వంగపల్లి గ్రామములో ఆనాథుల కోసం ఏర్పాటు చేసిన "అమ్మ ఒడి" అనాథ ఆశ్రమములో వికలాంగుల పరిరక్షణ కమీటి జిల్లా డైరెక్టర్ మచ్చ ఉపేందర్ గౌడ్ 42వ జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా వారు మాటలాడుతు సామాజిక సృహ కల్గిన ప్రతిఒక్కరు తమ తమ జన్మదినం సందర్బంగా,పెండ్లీ రోజు సందర్బంగా,వేడుకల సందర్బంగా అయా వృద్దాశ్రమాలలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా ఈ శ్రమాన్ని నడుపుతున్న నిర్వాకులు జెల్లా శంకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమములో జాగిల్లపురం అయిలయ్య,ఇంజ పద్మ,కాటపల్లి రజిత,ఉదయ్ కుమార్,తదితరులు పాల్గోన్నారు.



# డాక్టర్. జడల అమరేందర్ గౌడ్‌కు ఘనంగా వీడ్కోలు సన్మానం

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్‌కు బుదవారం జిల్లా గ్రంధాలయంలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమమును అధికారులు,సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ అమరేందర్ గౌడ్ మాటలాడుతు గత ఆరు సంవత్సరాల నాలుగు నెలలు తాను జిల్లా గ్రంధాలయ ఛైర్మన్‌గా అనేక కార్యక్రమాలను నిర్వహించినానని,తాను జిల్లాలోని గ్రంధాలయ సమస్యలను తీర్చినానని,జిల్లా గ్రంధాలయంనకు నూతన భవనంను నిర్మించడం జరిగినదని తెల్పారు. తనకు సహకరించిన అధికారులకు,సిబ్బందికి కృతజ్ఞతలు తెల్పారు. ఈ కార్యక్రమములో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భువనగిరి యూనిట్ అధ్యక్షులు తాడూరి కృష్ణయ్య,మాటూరి బాలేశ్వర్,పాఠకులు అమరేందర్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె ఆవిష్కరణ

## ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : 34వ వార్డులో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఎమ్మెల్యే పద్మావతి ఆవిష్కరించారు. ఎమ్మెల్యేగా పద్మావతి గెలిస్తే కాలినడకన అర్వపల్లి దర్గాకు వస్తానని శ్రీనివాసరావు అనే కార్యకర్త మొక్కుకున్నాడు. మొక్కు చెల్లించుకుంటున్న శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే పద్మావతి కొంత దూరం నడిచారు. కౌన్సిలర్ గందం యాదగిరి, లక్ష్మీనారాయణ రెడ్డి, మహబూబ్ జాని, పార సీతయ్య, ఎర్నేని బాబు, వంగవేటి రామారావు, కందుల కోటేశ్వరరావు, కాంపాటి పుల్లయ్య, కుడుముల లక్ష్మీనారాయణ, కాంపాటి శ్రీను, షాబుద్దీన్ పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి పేర్కొన్నారు. పెన్షనర్స్ భవన్‌లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అత్మీయ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి పాల్గొని మాట్లాడారు. సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతిని ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య పెన్షనర్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మల్లెంపల్లి వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణరెడ్డి, పాండురంగారావు, వంగవేటి రామారావు, పార సీతయ్య, కౌన్సిలర్ కొల్లా ప్రసన్నలక్ష్మి కోటిరెడ్డి, లక్ష్మీనర్సయ్య, సుదర్శన్ రెడ్డి, బొల్లు రాంబాబు, విద్యాసాగర్, హమీద్ ఖాన్, భ్రమరాంభ, శోభారాణి పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాల దినోత్సం

## ఉపాధ్యాయుల, అధికారుల వేషాధారణలో అలరించిన విద్యార్దులు

నడిగూడేం, మేజర్‌న్యూస్:విద్యార్దులు స్వపరిపాలన దినోత్సవం లో వేసిన పాత్రలు నిజ జీవితంలో సాధించాలని సిరిపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల మర్తి శౌరి అన్నారు. బుధవారం మండలం లోని సిరిపురం ఉన్నత పాఠశాల లో విద్యార్దులకు ఏర్పాటు చేసిన స్వపరిపాలన దినోత్సవం లొ ఆయన మాట్లాడారు. ఇటువంటి సహ పాఠ్య కార్యక్రమాలతో విద్యార్దులకు చదవు పట్ల ఆసక్తి కలుగుతుం దన్నారు. కాగా విద్యార్దుల ఉపాధ్యాయుల,అధికారుల వేషాధారణ లో అలరించారు. ఈకార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయులు కే వేణుగోపాలరావు,జి మోతిలాల్,ఉమావతి,ప్రకాష్ రెడ్డి, అక్షపతి, మీర్జా షాకీర్ అలీ బేగ్,నరసింహారావు,ఆర్ వెంకట్ రెడ్డి, ఛైర్మన్ ఎం మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



# గుత్తా నర్సింహ్మారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నిదాన్‌పల్లి గ్రామ సర్పంచ్ గుత్తా నర్సిరెడ్డి సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో గుండెకు శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం ఆసుపత్రికి విచ్చేసి గుత్తా నర్సింహ్మారెడ్డిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగుల వేంకట్ రాజీరెడ్డి, గంగుల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# డేటా ఎంట్రీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన



చిట్యాల, మేజర్‌న్యూస్ ః చిట్యాల మండలం తహశీల్దార్ కార్యాలయం లో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్ లైన్ డేటా ఎంట్రీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్.

# ఆలేరు ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా అరె భానుప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దూడల సాగర్ గౌడ్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వర్కింగ్ జర్నలిస్ట్లు ప్రింట్, ఎలక్ట్రానిక్  మీడియా సమావేశం ఆలేరులోని పాల శితళికరణ కేంద్రంలో బుధవారం ఆలేరు ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా అరె భానుప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా దూడల సాగర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, గౌరవ సలహాదారులుగా ఎర్ర జూన్సన్, పూజారి కుమార్, గుండు మహేందర్, పాపకారి మాధవ రెడ్డి, జుకంటి అనిల్,గౌరవ అధ్యక్షులు గాజుల శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హనుమకొండ ఉపేంద్ర చారీ, బోడ నరేష్, ఉపాధ్యక్షులుగా, గుండు మధు, అరె నరేష్ గౌడ్, ముల్లక్కల రవి, వంగరి శివ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా, మొహ్మద్ షానూర్, దాసి శంకర్, సహాయ కార్యదర్శులుగా, సీస సాయిరాం గౌడ్, అరె సాయి గౌడ్, కోశాధికారిగా దడిగే రమేష్, ప్రచార కార్యదర్శిగా మల్లిగారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా బూడిద నరేష్, బైరి విశ్వనాథం, కోల ఉపేందర్ గౌడ్, మొహ్మద్ పాషా, ఎర్ర రాజశేఖర్, జుకంటి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉద యం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉద యం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మ వారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంట లకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిష ములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం.17,94,816.

# అవిశ్వాస తీర్మానంలో ఓడిన సహకార సంఘం చైర్మన్

## రేపు పిఏసిఎస్ చైర్మన్ ఎన్నిక జిల్లా అధికారి భారీ బందోబస్తు నడుమ అవిశ్వాస తీర్మానం





చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు రుద్రారపు బిక్షం పై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో విజయం సాధించారు. బుధవారం గ్రామంలోని పిఏసిఎస్ కార్యాలయంలో జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానం పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 11 మంది డైరెక్టర్లు హాజరై అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేశారు. జిల్లా అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పిఏసిఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం పాలకవర్గాన్ని నిర్వీర్యం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడంటూ పలు ఆరోపణలని ప్రస్తావిస్తూ గత నెలలో అవిశ్వాస తీర్మానం పెట్టాలని డైరెక్టర్లు కోరగా సహకార సంఘా చట్టం 1964 ప్రకారం తీర్మాన సమావేశం ఏర్పాటు చేశామని. ఈ తీర్మానానికి 11 మంది డైరెక్టర్లు అనుకూలంగా ఓటు వేశారని కావున ప్రస్తుత చైర్మన్ భిక్షం అధ్యక్ష పదవి కోల్పోయారని రేపు ఉదయం నూతన చైర్మన్ ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. డైరెక్టర్లు ఏకగ్రీవంగా నూతన చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి ఎన్నుకునే అవకాశం ఉందని సమాచారము. గత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ మహేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. స్వయంగా ఎస్‌బిడిఎస్‌పి సోమనారాయణ దగ్గరుండి భద్రతను పరిశీలించడం జరిగింది ఈ సమావేశానికి డైరెక్టర్లు బొంతల అంజిరెడ్డి, పిశాటి బీష్మారెడ్డి, ఏనుగు రఘుమా రెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, ఎదుల అజిత్ రెడ్డి, మామిడి శ్రీరాములు, టేకుల కవిత,మేడి అచ్చమ్మ, బోయపల్లి స్వామి, గంగాపురం భాస్కర్, మురాల గోపయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బుర్ర రమేష్ కుటుంబం ఇటీవలన అనారోగ్య కారణాలవల ఉండడంతో ప్రభుత్వంకు దరఖాస్తు చేయగా వెంటనే స్పందించిన ప్రభుత్వం ఎల్ఓసి రెండు లక్షల 50 వేల చెక్కును వారి కుటుంబానికి బుధవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మహేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జానపద వృత్తి కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు  కె.నరసింహ. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్ర భవన్‌లో జరిగిన నల్లగొండ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జానపద వృత్తి కళాకారుల సంఘం జిల్లా నాయకులు నాంపల్లి  చంద్రమౌళి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ  సందర్భంగా కె.నరసింహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ జానపద వృత్తి కలల్ని కాపాడుతున్న కళాకారులు లక్షలలో ఉన్నారని గ్రామీణ ప్రాంత పల్లె సంస్కృతిని కాపాడుతూ కోలాటం బ్యాండు చెక్కభజన అల్లాకే నామ్ బుర్రకథ ఒగ్గుడోలు దమన గొయ్య పిట్టలదొర యక్షగానం కాటికాపరులు చిందు భాగవతం వివిధ రకాల వృత్తి కళాకారులు ఇప్పటికీ తన ఆటపాటలతో ప్రజల్ని ఆహ్లాదపరుస్తూ ఉన్న వాళ్ళ జీవితాల్లో మాత్రం వెలుగులు లేవని వాళ్ళ కనీస సౌకర్యాలు లేక తీర ఇబ్బందులకు గురవుతూ ఉన్నారని జానపద వృత్తి కళాకారులకు 6000 పెన్షన్ కళాకారులు  అందరికీ ఉచిత బస్సు పాసులు అదేవిధంగా వివిధ దేవస్థానాల్లో యాదగిరిగుట్ట చెరువుగట్టు రేణుక ఎల్లమ్మ జాన్ పాడు సైదులు ఇలాంటి పుణ్యక్షేత్రాల్లో అవకాశాలు ఇచ్చి యాదగిరిగుట్టలో ప్రత్యేకంగా ఈ కళాకారులకు హరినామస్మరంతో కార్యక్రమాలు నిర్వహించి తగిన పారిదోషకం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జానపద వృత్తి కళాకారుల సంఘం జిల్లా నాయకులు కుమ్మరి శంకర్, మాద సైదులు, పల్లె ప్రసాద్, ఆమనగంటి ఐలయ్య, దండు శంకర్, గురుపాటి శ్రీనివాస్, విజయ, అంజమ్మ, ప్రభాకర్, అద్దంకి నరసింహ, యాదగిరి, సత్యనారాయణ, స్వప్న, సైదమ్మ, నరసింహ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

కోదాడ, మేజర్ న్యూస్ :  కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. వేడుకల్లో వేమూరి రవి, ఆరె నవీన్ కుమార్, నలమాద సాయి, బుడిగం నరేష్, షరీఫ్, రంజిత్, సైదులు పాల్గొన్నారు.